# బంధం

పి.యస్.వి. ప్రసాద్



వరవ్రావు చాలా ఆనందంగా ఉన్నాడు. 'కరోడ్‌పతి'లో కోటి రూపాయలు వచ్చినంత ఆనందంగా ఉన్నాడు. ఇంతకీ ఎందుకింత ఆనందం అంటే, అతను రాసిన అమ్మ కావ్యానికి కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడెమీ అవార్డు వచ్చింది. అవార్డు గ్రహీత వరవ్రావుకు ఆ సాయంత్రం విశాఖపట్నం కళావాణి (ఎ.సి.) ఆడిటోరియంలో నగర ప్రముఖులచే భారీ ఎత్తున సన్మానం. నగరంలో పలు సాహితీ సంస్థలు కలిసి మరీ నిర్వహిస్తున్నారు.

వరవ్రావు వ్యక్తిగతంగా ఎవరెవర్ని ఆహ్వానించాలో అందర్నీ ఆహ్వానించాడు. సన్మానంలో ఏ డ్రస్ వేసుకోవాలో అని తర్జన భర్జన పడి, ఆఖరికి ఓ నిర్ణయానికి వచ్చి లాల్చీ-షరాయి టైపులో అప్పటికి రెండు రోజుల ముందే ఓ డ్రస్ కుట్టించాడు. భార్యా, పిల్లలూ కూడా ఏ డ్రస్ వేసుకోవాలో అందరూ కలిసి నిర్ణయించుకున్నారు. ఎందుకంటే ఆ సభలో నగర ప్రముఖులు అతన్ని గురించి మాట్లాడుతారు. పత్రికల వాళ్ళు, కెమేరామెన్‌లు వస్తారు. వీడియో కవరేజ్ కూడా ఉంటుంది. ఇలా అన్ని విషయాల్లోనూ చాలా శ్రద్ధ తీసుకుంటున్నాడు. ఒక మిత్రుడి సలహా మేరకు అప్పటి వరకూ అక్క చెల్లెళ్ళ దగ్గరున్న తల్లిని తన చెంతకు తీసుకువచ్చాడు. ఆపై అక్క చెల్లెళ్ళకూ, బంధు మిత్రులకూ, అభిమానులకూ ఆహ్వానాలు పంపాడు.

ఆ సన్మాన సభ సమయం రానే వచ్చింది.

'కళావాణి' ఆడిటోరియం ఆవరణ అంతా విద్యుత్ దీపాలంకరణతో కళ్ళు మిరుమిట్లు

గొలుపుతున్నాయి. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ వరవర్రావుకు ఆహ్వానం, 'అమ్మ'కు అవార్డు సాధించిన వరవర్రావు గారికి స్వాగతం' అంటూ అందంగా బేనర్స్ అమర్చారు నిర్వాహకులు. ఆడిటోరియంలో జనం క్రిక్కిరిసి పోయారు. వేదిక మీద ఇంచుమించు తొమ్మిది మంది కూర్చున్నారు. అందులో నగర మేయర్, జిల్లా కలెక్టర్, ఉడా చైర్మన్, ఒక మంత్రి ఇలా అంతా ఒకర్ని మించిన వారు మరొకరు. మొత్తంమీద మంచి కలర్‌ఫుల్‌గా ఉంది ఆ సభా వేదిక. మధ్యలో ఒక పెద్ద పీఠం. అదే అలంకరించబడిన కుర్చీ. అందులో అతనికి సన్మానం.

ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమయింది. ఒకరు రచయితను పరిచయం చేస్తూ 'శ్రీ వరవర్రావు మనందరకూ పరిచయస్తులే. ఎందుకంటే ఈ సభలో ఉన్నవాళ్ళంతా వారి బంధువులు, మిత్రులు మరియు రచయితలు, సాహిత్యాభిమానులు. అమ్మలోని కమ్మదనాన్ని, అమ్మకు తన సంతానం మీద ఉండే ప్రేమ గురించి ఇంతవరకూ ఏ రచయితా రాయలేనంత అద్భుతంగా రచించారు మన వరవర్రావుగారు. అతను రాసిన ఈ 'అమ్మ' కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ వారు అవార్డు ఇవ్వడం ఎంతైనా హర్షించ దగ్గ విషయం.' అని చెప్పుకొస్తూ, ' ఈ కావ్యాన్ని తమ తల్లికి అంకితం ఇవ్వటం ద్వారా రచయితకు వారి తల్లిదండ్రులమీద, పెద్దల యెడల గల గౌరవభావం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. అందువలన మన రచయిత ఎంతైనా అభినందనీయులు' అంటూ ఆయన తన ప్రసంగం ముగించారు.

“తల్లడిల్లిన తల్లి గుండెను పీక్కుతింటున్న తనయుల్లా ఉన్న విచిత్ర ముఖచిత్రం చూస్తే రచయిత ఈ పుస్తకానికి రాయటానికి తల్లి ప్రేమను ఎంత గొప్పగా అర్థం చేసుకున్నారో, ఆ ప్రేమను తమ పాఠకులకు వ్యక్తం చేయటానికి ఎంతగా ఆరాట పడ్డారో స్పష్టమవుతుంది” అంటూ మరొకరు 'అమ్మ' పుస్తక ముఖచిత్రాన్ని గురించి వ్యాఖ్యానించారు.

ఒక్కొక్కరూ ఒక్కొక్క కోణం నుండి వరవర్రావు పుస్తకంలోని సాహిత్య విలువలను ప్రస్తావిస్తూ, ఆ విలువల నుండి అతని గొప్పతనాన్ని గ్రహించవచ్చు అంటూ రకరకాల పొగడ్తలతో తమ తమ ప్రసంగాలు ముగించారు.

చివరగా రచయితకు సన్మానం. ముందుగా ఏర్పాటు చేసిన ఆసనంలో వరవర్రావును కూర్చోబెట్టారు. మంగళ వాయిద్యాల మధ్య పుర ప్రముఖులు, జిల్లా కలెక్టరు మున్నగువారు దుశ్శాలువలు వేసి, పూలమాలాలంకృతుడ్ని చేశారు. ఆపై వారి బంధువులు, మిత్రులు, ఆత్మీయులు, సాహిత్యాభిమానులు అతన్ని దండలతోనూ, బొకేలతోనూ వ్యక్తిగతంగా కూడా సత్కరించారు.

సభను నడిపించే వ్యక్తి ముగింపు వ్యాఖ్యానంగా 'అతను రాసిన గ్రంథం 'అమ్మ', ఆ 'అమ్మ'ను తన అమ్మకే అంకితమివ్వడం మన రచయిత సంస్కారం. మరి అంతటి గౌరవాన్ని పొందిన మన వరవర్రావుగారి మాతృశ్రీ ఒక్కసారి స్టేజిమీదకు వచ్చి ఓ రెండు మాటలు పలుకుతారని ఆశిస్తున్నాను' అనగానే సభలోని ప్రజలంతా చప్పట్లతో అమ్మను రమ్మన్నట్లుగా ఆహ్వానం పలికారు. చప్పట్ల మధ్య నెమ్మదిగా వస్తుంది ఆ తల్లి.

* * *

అది మూడేళ్ళ క్రితం మాట. వరవర్రావుకు ఒక అక్క, చెల్లి ఉన్నారు. వారు పెళ్ళిళ్ళయి ఎవరి కుటుంబంలో వారు ఉంటున్నారు. వరవర్రావు తన భార్యా బిడ్డలతో తల్లిదండ్రులతోడనే హైదరాబాదులో వుండేవాడు. విధి వక్రించి వరవర్రావు తండ్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. అదే సమయంలో వరవర్రావుకు పదోన్నతిపై విశాఖపట్నం బదిలీ అయ్యింది.

“ఆ ప్రమోషన్ ఏదో కాస్తా వదులుకుంటే మనందరం హాయిగా ఈ హైదరాబాదులోనే ఉండొచ్చు కదరా! కొండంత అండగా నిలవాల్సిన నువ్వే దూరంగా వెళ్ళిపోతే మేమంతా ఏం కావాలిరా” అంటూ దిగులుగా ప్రశ్నించిన అక్కచెల్లెళ్ళతో “వచ్చిన అవకాశం వదులుకుంటే మనం వృద్ధిలోకెప్పుడొస్తాం చెప్పండి. ప్రమోషన్‌తో పాటు ఈ బదిలీ కూడా రావాలా? ఈ పరిస్థితిలో అమ్మను ఎక్కడ విడవాలో నాకు బోధపడటం లేదు” అంటూ ఏదో చెప్పబోతుండగా....


“ఏం అమ్మను నీతో తీసుకుపోవా?” అని నిలదీసేసరికి....

“అమ్మను వదిలేసి వెళ్ళటం నాకు మాత్రం బాధ కాదా? ఇదిమెరిగి ఇన్నేళ్ళలో ఏనాడూ ఊరు దాటి వెళ్ళని అమ్మను ఈ వృద్ధాప్యంలో ఉన్న పళంగా కొత్త ప్రదేశానికి తీసుకుపోవటం ఏం బాగుంటుంది? పైగా అమ్మ ఇక్కడ తప్పితే ఇంకెక్కడా ఇమడలేదు. ఆవిడకు పొద్దస్తమానూ మీరంతా కళ్ళెదుట కనిపించాలి. అందువలన దయచేసి నా మాట వినండి. కొంతకాలం అమ్మను మీరే జాగ్రత్తగా చూసుకోండి.

బావలిద్దరూ చాలా మంచివాళ్ళు, నా మాట కాదనరు. అన్నీ సరిచూసుకుని వీలైనంత త్వరలో వచ్చి అమ్మను తీసుకుపోతాను” అంటూ బతిమాలేసరికి అక్కచెల్లెళ్ళు కాదనలేకపోయారు. పైగా ఆ తల్లిని కూడా ఒప్పించేశారు.

అంతే, అప్పుడు పోయిన వరవర్రావు మరి రాలేదు హైదరాబాదు. అక్కా చెల్లెళ్ళిద్దరూ ఎన్నో

**(22వ పేజీ చూడండి)**



**100% AYURVEDIC PRODUCT**

**గ్యాస్ట్రబుల్‌తో బాధపడుతున్నారా?**
**మలబద్ధకముతో**
**ఇబ్బంది పడుతున్నారా?**
**కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి సంబంధించిన వ్యాధులకు అనేక సంవత్సరముల నుండి ప్రయోగములు చేసి చంద్రికా వారిచే తయారుచేయబడినటువంటి అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు**

**క్యాప్‌జైమ్**
**చూర్ణము**




**జీర, ఇంగువ, సైంధవలవణం, యవాక్షారము, ఇసఫ్‌గోల్, మారీచము మొదలగు అనేక రకములైనటువంటి అతి ఉత్తమమైన ఆయుర్వేద మూలికలతో తయారుచేయబడినది.**

**ఈ క్యాప్‌జైమ్ చూర్ణమ్ తీసుకొనుట వలన ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావు**

మార్కెట్ చేయువారు
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కొ.
పార్కురోడ్, విజయవాడ - 1. ఫోన్ : 2424133.

## బంధం

(19వ పేజీ తరువాయి)

ఉత్తారాలు రాశారు. చాలా వాటికి సమాధానమే లేదు. సమాధానం వచ్చినంత మటుకు సారాంశం ఒక్కటే 'ఇక్కడ ఏమీ బాగో లేదు. అంతా పొల్యూటెడ్ ఏరియా, ప్రస్తుతానికి అమ్మను మీరే జాగ్రత్తగా చూసుకోండి - ఇట్లు మీ అన్నదమ్ముడు'.

కాలం గడుస్తున్నా పరిస్థితిలో మార్పు లేకపోయేసరికి అక్క చెల్లెళ్ళిద్దరూ తమ భర్తలను వరవ్రావు చెంతకు పంపారు. 'అమ్మను తీసుకుపొమ్మని ఖచ్చితంగా చెప్పమన్నారు'.

ఆ ప్రకారమే జగిలీళ్ళద్దరూ బావమరిది చెంతకు వచ్చారు. వచ్చీ, పోయే ప్రముఖులతోనూ, సొంత కారు, సొంత బంగ్లా మరియు ఆధునికమైన వసతులతో ఎంతో గొప్ప అంతస్తులో వున్న బావమరిది వైభవానికి మురిసి పోయారు.

ఇంటికి వచ్చిన బావలిద్దరిని గొప్ప అతిథి మర్యాదలతో ముంచెత్తాడుగానీ, అమ్మ గురించి ఒక్క మాట కూడా అడక్కపోయే సరికి "వీడు అమ్మ విలువ బొత్తిగా మరచిపోయినట్టున్నాడు. ఎప్పుడో తెలుసుకున్నప్పుడు వాడే వచ్చి తీసుకువెళ్తాడుగానీ అంతదాకా పెద్ద దిక్కుగా మన దగ్గరే ఉండనీ..." అనుకుంటూ ఆ జగిలీళ్ళద్దరూ వెళ్ళినట్లుగానే తిరిగొచ్చేశారు. వరవ్రావు ధోరణిలోనే "అక్కడ వాతావరణం బాగోలేదు, ఇప్పట్లో మీ అమ్మను అక్కడకు పంపటం మంచిది కాదు" అని తమ భార్యలకు సర్దిచెప్పేశారు. ఇష్టంగానో, కష్టంగానో అత్తగార్ని తామే చూసుకుంటున్నారు.

ఇలా మొత్తంమీద మూడు సంవత్సరాల అనంతరం తన సన్మాన కార్యక్రమం, కావ్యావిష్కరణల కారణంగా అమ్మ అవసరం ఏర్పడి, ఆమెను రప్పించాల్సి వచ్చింది. ఆ సంగతి ఆమెకూ, ఆమె కుటుంబానికీ తెలుసు. కానీ అక్కడి జనానికి తెలియదు. అయినా సభా నిర్వాహకులు అజెండాలో లేనటువంటి 'అమ్మను ఆహ్వానించడం' అనే ఈ కొత్త ప్రయోగానికి పూనుకునే సరికి వరవ్రావు విస్తుపోయాడు. ఇప్పుడు అతనిలో ఒకటే భయం, ఆందోళన, గుండెదడ. ఆ తల్లి తన గురించి ఈ నిండు సభలో ఏం చెడ్డగా చెప్పేస్తుందోనని గొప్ప దిగులు. అంతలో సభా నిర్వాహకులు తన తల్లిని వేదిక మీదకు తీసుకువచ్చే సరికి, ఏదో యాంత్రిక చర్యగా ఆసనం నుండి అకస్మాత్తుగా లేచి ఆమెకు పాదాభివందనం చేసేశాడు. నెమ్మదిగా ఆ బిడ్డను లేపి మరలా సింహాసనాసీనుడ్ని చేసింది ఆ తల్లి.

ఆపై సభికులకు నమస్కరిస్తూ చిన్నగా మాట్లాడ్డం ప్రారంభించింది.

"ఇంతమంది పెద్దల ముందు నా కొడుకు సన్మానం పొందడం నాకు చాలా ఆనందంగా ఉంది. 'అమ్మ' అనే మాటకు అర్థం చెప్పటమే కష్టం. అటువంటిది అమ్మ పేర ఒక గ్రంథం రాసి మీ అందరి మన్ననలను పొందటం నా బాబు సుకృతం. కన్నుల పండుగగా ఈ వేడుక చూసిన నేను నిజంగా అదృష్టవంతురాలిని. నేడు ఇంతమంది దృష్టిని ఆకర్షించిన మా అబ్బాయికి దిష్టి తగులుతుందేమోనని భయంగా వుంది" అంటూ కంట నీరు పెట్టింది. అందరూ ఆనందభాష్పాలనుకున్నారు.

ఆ కన్నీరు తుడుచుకుంటూ, "నా భర్త చనిపోయి మూడు సంవత్సరాలైంది. అప్పటి నుండి నా ముగ్గురు బిడ్డలు నన్ను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. దేవుడు వారిని చల్లగా చూడాలని ప్రార్థిస్తున్నాను" అని చెప్పి కొడుకు నొసటిమీద ముద్దు పెట్టి నెమ్మదిగా వేదిక దిగిపోయింది.

సభ పూర్తయింది. ఆ రాత్రి వరవ్రావు ఇంట్లోనే వారి అమ్మ, అక్క చెల్లెళ్ళు మొత్తం కుటుంబీకుల భోజనాలు. అందరూ తృప్తిగా, ఆనందంగా భుజించారు. కాని, అందరిలోనూ ఎక్కువసేపు మౌనం తాండవించింది. బాగా ఆలస్యమైనందున ప్రయాణాన్ని మరుసటి రోజుకు వాయిదా వేసుకున్నారు.

ఉదయం కాఫీ, టిఫిన్‌లు ముగిశాయి. కానీ బయలుదేరుతున్నవారితో "ఈ రోజు నుండి అమ్మ నా దగ్గరే ఉంటుంది. మీరే వెళ్ళండి" అన్న వరవ్రావు వైపు ఆయన అక్కాచెల్లెళ్ళు, బావలు మరియు వారి పిల్లలు అదోలా చూశారు. అందువలన వరవ్రావు మరలా "అవును, అమ్మ నా దగ్గరే ఉంటుంది" అంటూ తల దించుకున్నాడు.

'తల్లి నుండి బిడ్డను వేరు చేయడానికి పేగునైతే కోస్తారు గానీ, ఆ పేగుబంధాన్నెవరు వేరు చేయగలరు?' అనుకుంటూ వరవ్రావు బావలిద్దరూ వారి భార్యా పిల్లలతో సంతోషంతో తిరుగుముఖం పట్టారు.